# రోటరీ క్లబ్, మొయినాబాద్ లేక్ డిస్ట్రిక్
# దాతృత్వం



**సదాశివపేట. నవంబర్ 8 (సిరి న్యూస్)** : సదాశివపేట పట్టణంలో సేవా దృక్పథంతో, తక్కువ ఫీజ్ తో భారతీయ సంస్కృతి ఆధారంగా విద్యను అందిస్తున్న శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల నూతన అంతస్తు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రోటరీ క్లబ్ సదాశివపేట, మొహీనాబాద్ డిస్టిక్ రోటరీ క్లబ్ సభ్యులు మరియు శ్రీ సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థులు, పాఠశాల కమిటీ ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు ఓదెల ప్రభుగుప్త మాట్లాడుతూ ఈ నూతన అంతస్తును రోటరీ క్లబ్ తరపున దాదాపు 50 లక్షల రూపాయలతో వ్యయం తో నిర్మించి పాఠశాలకు అందిస్తున్నామని తెలిపారు. గతంలో కూడా రోటరీ క్లబ్ తరపున సదాశివ పేటలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేశామని ఇకముందు కూడా సదాశివపేట పట్టణ ప్రజల కోసం ఏటువంటి సేవా కార్యక్ర మాలు చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ అభివృద్ధి కోసం మరియు నిర్మాణంలో తమ వంతుగా పాఠశాల పూర్వ విద్యార్థులుగా అందించడానికి సిద్ధంగా ఉన్నామని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాఠశాల పూర్వ విద్యార్థి పిల్లోడి విశ్వనాథం తెలిపారు. ఈ శంకుస్థాపన కార్యక్రమం లో రోటరీ క్లబ్ సదా శివపేట అధ్యక్షులు ఓదెల ప్రభు గుప్తా, కార్యదర్శి బుస అశోక్ , కోశాధికారి ముద్ర వేణు, సహాయ కార్యదర్శి మఠం రాచన్న స్వామి, సర్వీస్ డైరెక్టర్స్ దిడ్డికే వినోద్, డాక్టర్ మామిడి చంద్రశేఖర్ , డాక్టర్ రామకృష్ణ రెడ్డి , చండ్రికి రవీందర్ , శరత్ చంద్ర , , పాఠశాల పూర్వ విద్యార్థి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, మాజీ కౌన్సిలర్ కంది ఇంద్రమోహన్ గౌడ్, వాసర చెట్ల పరమేశ్వర్ , కటకం కిరణ్, సంగమేశ్వర్, పాఠశాల కార్యదర్శి తంగడపల్లి లక్ష్మణ్ , ఉల్లిగడ్డల నాగు, గందిగే రాజు, ప్రధాన ఆచాజి సంగమేష్, పాల్గొన్నారు.



# ప్రజల మనసు గెలిచిన నాయకుడు రేవంత్ రెడ్డి

▪ ఆంజనేయులు గౌడ్

**నర్సాపూర్ నవంబర్ 08 (సిరి న్యూస్)** : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా నర్సాపూర్ మండలం చిప్పల తుర్తి గ్రామంలోని కస్తూరిబా గాంధీ పాఠశా లలో శనివారం మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి విద్యార్థులతో కలిసి జన్మదిన వేడుకలు నిర్వ హించారు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సామాన్య కార్యకర్తగా జిల్లా పరిషత్ మెంబర్ గా ప్రస్థానం మొదలుపెట్టి రాజకీయంలో తనదైన శైలిలో అతికొద్ది కాలంలోనే ప్రజల మనసు గెలిచిన ప్రజా నాయకుడు అని ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని అంచ లంచలుగా ఎదిగి దేశవ్యాప్తంగా తనదైన ముద్ర వేసుకుని రాష్ట్రా ఆభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిర్విరామంగా శ్రమిస్తున్న నాయకుడు అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, నర్సాపూర్ మాజీ ఎంపీపీలు జ్యోతి సురేష్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం, రుస్తుం పేట్ మాజీ ఎంపిటిసి అశోక్,నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, సుధీర్ కుమార్ గౌడ్,ఆంజనేయులు,సం దీప్, నరేశ్,శ్రవణ్, మోహన్ దాస్ గౌడ్, మహేష్ గౌడ్ లక్ష్మణ్ గౌడ్ బిక్షపతి గౌడ్ అంజి ముదిరాజ్,నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# సీనియర్ జర్నలిస్ట్ గిరి ప్రసాద్ ఆకస్మిక మరణం

- పటాన్‌చెరు జర్నలిస్టుల్లో తీవ్ర దిగ్భ్రాంతి
- కన్నీరు మున్నీరు అయిన మీడియా వర్గాలు




**అమీన్ పూర్, అక్టోబర్ 8 (సిరిన్యూస్)** : పటాన్‌చెరు పట్టణంలో సీనియర్ జర్నలిస్ట్, హెచ్ఎంటీవీ రిపోర్టర్ గిరి ప్రసాద్ గుండెపోటుతో ఈరోజు తెల్లవారుజా మున మృతి చెందారు. కర్నూలుకు చెందిన ఆయన గత 25 సంవత్సరాలుగా పటాన్ చెరు నియోజకవర్గంలో జర్నలిస్టుగ సేవలందిస్తూ, స్థానిక ప్రజా సమస్యలను వెలుగు లోకి తెచ్చి విశ్వసనీయతను సంపాదించారు. ఇటీవలే ఆయన తల్లి మరణించగ, ఆ మరణానికి 20 రోజులు కూడా పూర్తికాకముందే గిరి ప్రసాద్ కన్నుమూయడం జర్నలి స్టు వర్గాలను తీవ్రంగా కలచివేసింది. తల్లి మరణం తరువాత తీవ్ర మనోవేదనలో ఉన్న ఆయన నిద్రలోనే గుండెపోటుతో మృతి చెందినట్లు సమాచారం. ఉదయం సహ చరులు తలుపు తట్టినా స్పందన రాకపోవడంతో తలుపు తెరిచి చూడగా ఆయన విగ తజీవిగా కనిపించారు. గిరి ప్రసాద్ ఆకస్మిక మరణం పటాన్‌చెరు మీడియా వర్గాలను శోకసంద్రంలో ముంచేసింది. పలువురు జర్నలిస్టులు కన్నీరు మున్నీరు అయ్యారు. ఆయన మరణం జర్నలిస్టులకు తీరని లోటని, ఆయన నిబద్ధత, సేవా భావం ఎల్లప్పు డూ స్ఫూర్తిదాయకమని సహచర జర్నలిస్టులు పేర్కొన్నారు. తన స్వగ్రామమైన కర్నూ లుకు గిరిప్రసాద్ భౌతిక కాయాన్ని తరలించారు. రేపు ఉదయం తెల్లవారుజామున కర్నూల్ పట్టణంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## చిన్నారుల అకాల
# మరణం పట్ల తీవ్ర విచారం

- బాధిత కుటుంబాలను పరామర్శించిన కాట సుధా శ్రీనివాస్ గౌడ్



**అమీన్ పూర్, నవంబర్ 8 (సిరిన్యూస్)** : అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వాణీ నగర్ కాలనీలోని అర్బన్‌రైజ్ అపార్ట్‌మెంట్స్‌లో కొన్ని రోజుల చోటుచేసుకున్న దురదృష్టకర ఘటనలో ఇద్దరు చిన్నారులు ప్రజ్ఞ మరియు అద్వికరెడ్డి స్విమ్మింగ్ పూల్‌లో మృత్యువాత పడ్డారు. ఈ విషాదకర సంఘటన పట్ల సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను వారి నివాసాల్లో కలుసుకుని, తల్లిదండ్రులను పరామర్శించి, వారికి ఆత్మస్థైర్యం కల్పించి, ధైర్యం చెప్పారు. చిన్నారుల అకాల మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా మున్సిపల్ అధికారులు, అపార్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ సభ్యులు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లల ప్రాణ భద్రత విషయంలో ఎవరూ నిర్లక్ష్యం చూపకూడదని స్పష్టం చేశారు. చిన్నారుల ఆత్మలకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు ఈ తీవ్ర దుఃఖాన్ని తట్టుకునే ధైర్యం భగవంతుడు వారికి ప్రసాదించాలని ఆమె కోరారు.